క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.1,01,116 విరాళం

అయినవిల్లి: స్థానిక విఘ్నేశ్వరస్వామి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి రాజమహేంద్రవరానికి చెందిన కొమ్మిశెట్టి లోవమాధవి రూ.1.01,116 విరాళం సోమవారం అందజేశారు. దాత ఈ సొమ్మును ఆలయ ప్రధానార్చకుడు మాచరి వినాయకరావుకు అందజేశారు. దాతను ఆలయ ప్రధానార్చకుడు, వేదపండితులు వేదమంత్రాలతో సత్కరించి స్వామి శేషవస్త్రాలు, చిత్రపటం, ప్రసాదం అందజేశారు. దాతను ఆలయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

అన్నదాన ట్రస్టుకు రూ.20 వేల విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన కాలెపు సూర్య సింహాచలం, వీరలక్ష్మి దంపతులు రూ.10 వేలు, అలాగే కాలెపు అప్పనరత్నం, స్వాతి దంపతులు రూ.10 వేలు విరాళంగా అందించారు. ఈ విరాళాలను సోమవారం ఆలయ ఉద్యోగులకు అందజేశారు. విరాళం అందించిన సింహాచలం, అప్పనరత్నం దంపతులకు అర్చకు లు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ ఉద్యోగి మొల్లేటి రమేష్ స్వామి వారి చిత్రపటం, ప్ర సాదాలను అందజేశారు. ఆలయ ఈఓ వి.సత్యనారాయణ దాత దంపతులను అభినందించారు.

వైఎస్సార్ సీపీని విమర్శించే స్థాయి కూటమికి లేదు

ఆలమూరు: వైఎస్సార్ సీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత కూటమి నేతలకు లేదని మండల వైఎస్సార్ సీపీ తీవ్రంగా విమర్శించింది. ఆలమూరులోని నాయుడు ప్రసాద్ నివాసంలో మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పలువురు పార్టీ నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈనెల 26న ఆలమూరులో ప్రతిష్టాత్మకంగా జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం విజయవంతమైన తీరును చూసి కూటమి నేతల్లో వణుకు ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ సీపీ నేతలు నామాల శ్రీనివాసు, నల్లి రాజు, నాంద్ర నాగమోహన్ రెడ్డి, తోరాటి రాంబాబు, రావాడ సత్తిబాబు, నాతి కుమార్‌రాజా, వనుం సూరిబాబు, జుత్తుక వెంకట్రావు, మోటుపల్లి వెంకన్న, యాళ్ల రవిరాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల ఆవరణకు మోక్షం

ఆలమూరు: స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సమూహానికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. స్థానిక పెద్ద కాలువ రోడ్డు నుంచి తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్, విద్యాశాఖ, వ్యవసాయశాఖ, వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయాలను అనుసంధానం చేస్తూ సీసీ రోడ్డును నిర్మించడానికి రూ.17 లక్షలు మంజూరైనట్లు ఎంపీడీఓ ఎ.రాజు తెలిపారు. సుమారు 220 మీటర్ల మేర దాదాపు 12.5 నుంచి 15 అడుగుల వెడల్పుతో ఈ సీసీ రోడ్ల నిర్మాణం జరగనుందని ఎంపీడీఓ పేర్కొన్నారు. తహసీల్దార్ కేజే ప్రకాష్‌బాబు, ఏడీఏ సీహెచ్‌కేవీ చౌదరి, ఏఓ బి.మీనా, ఎంఈఓ బి.అప్పాజీ, ఏపీఓ జి.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వరద ఉధృతి

పి.గన్నవరం: మండలంలోని వశిష్ట, వైనతేయ నదీపాయల్లో వరద ఉధృతి కొనసాగుతోంది. దీంతో పలు లంక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఊడిమూడిలంక, జి.పెదపూడిలంక, అరిగెలవారిపేట, బూరుగులంక గ్రామాల ప్రజలు, విద్యార్థులు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా పెదమల్లంక, సిర్రా వారిలంక, ఆనగర్లంక గ్రామాల ప్రజలు కూడా పడవలపై ప్రయాణిస్తున్నారు. ఆయా లంక గ్రామాలకు చెందిన విద్యార్థులు పడవలు దాటి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

వైఎస్సార్ సీపీ గ్రామ నూతన కార్యవర్గం ఎంపిక

సఖినేటిపల్లి: గుడిమూల గ్రామం వైఎస్సార్ సీపీ నూతన కార్యవర్గ ఎంపిక సోమవారం జరిగింది. రాజోలు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ గొల్లపల్లి సూర్యారావు సూచనలతో పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కోన ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శిగా మోకా చింటు ఎన్నికై నారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రుద్రరాజు చినరాజా, విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి తాడి సహదేవ్, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు దొంగ ఏసు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈద రవిరెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు దివ్వి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు సాయం

కొత్తపేట: తండ్రిని కోల్పోయిన బాలికలకు మండల శెట్టిబలిజ యువజన సంఘం ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకుంది. స్థానిక చినగుల్లపాలెం గ్రామానికి చెందిన మామిడిశెట్టి దుర్గాప్రసాద్ కేన్సర్ వ్యాధితో ఇటీవల మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు. వారికి ఆర్థిక తోడ్పాటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి పరిస్థితిని మండల శెట్టిబలిజ యువజన సంఘం దృష్టికి తీసుకువెళ్లారు. వారు వెంటనే స్పందించి రూ.25 వేలు సేకరించి సోమవారం గ్రామ పెద్దల సమక్షంలో ఆ బాలికలకు అందజేశారు. కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు అంటేనే దగా.. మోసం

- పాలకుల మోసపు హామీలను ఎండగడదాం
- కూటమి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలిద్దాం
- జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జగ్గిరెడ్డి పిలుపు



పేరవరంలో క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి



సఖినేటిపల్లిలో క్యూ ఆర్ కోడ్‌లను ప్రదర్శిస్తున్న జగ్గిరెడ్డి, నాగేంద్ర, గొల్లపల్లి

కొత్తపేట: దేశంలో ఒక్కొక్కరి పాలనకు ఒక్కో బ్రాండ్ ఉందని, అలాగే నారా చంద్రబాబునాయుడు పాలనకు దగా, నయవంచన, మోసం బ్రాండ్ ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆత్రేయపురం మండలం పేరవరం ఎస్‌వీ ఫంక్షన్ హాలులో సోమవారం 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ' పేరిట సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కనుమూరి శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు జగ్గిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు సిరిపురపు శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో నోటికొచ్చిన హామీలిచ్చి తీరా అధికారం చేపట్టాక వాటిని అమలు చేయకుండా మోసం, గ్యారంటీకి బ్రాండ్ అంబాసిడర్‌గా చంద్రబాబు మారారని విమర్శించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే అన్ని విధాలుగా వైఫల్యం చెందిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ఇవ్వకుండా మహిళలను, అన్నదాత సుఖీభవ విడుదల చేయకుండా రైతులను, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, లేకుంటే నిరుద్యోగ భృతి చెల్లిస్తామని విద్యార్థులు, నిరుద్యోగులు, యువతతో సహా అన్ని వర్గాల ప్రజలను మోసగించిందని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంతకాలు చేసిన బాండ్లను ప్రజలకు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా బాండ్లలో పేర్కొన్న ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదని ధ్వజమెత్తారు. చంద్రబాబు మాటలు నమ్మి ప్రజలు మోసపోవడం ఇది నాలుగోసారి అని అన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న దగా పాలకులు సిగ్గు లేకుండా సుపరిపాలనలో తొలి అడుగు అంటూ తయారయ్యారని ఎద్దేవా చేశారు. టీడీపీ లిక్కర్ పార్టీగా మారిందని, నియోజకవర్గంలో ఆ నాయకుల ప్రమేయంతో బెల్ట్ షాపుల్లో మద్యానికి రూ.30, రూ.35 అదనపు ధర పెంచి పేదలను పీడిస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అన్న–తమ్ముడు కలసి ఉద్యోగాలు, ఉద్యోగ బదిలీల్లో ఒక్కోదానికి ఒక్కో రేటు పెట్టి రూ.లక్షలు పంచుకుంటున్నారని, ఆఖరికి వాడపల్లి వెంకన్న గుడికి కూడా మినహాయింపు ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు వివరించే 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో' క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను స్థానిక పార్టీ నేతలతో కలసి జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు బోనం సాయిబాబు, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జిల్లా వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చిలువూరి రామకృష్ణంరాజు, వైస్ ఎంపీపీ పెన్మెత్స బంగార్రాజు, వాడపల్లి ఉప సర్పంచ్ పి.బాబూరావు, మాజీ సర్పంచ్ కొల్లి శ్యాంసన్, పేరవరం వీడీసీ కన్వీనర్ గంటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకుడు గారపాటి గంగారామ్ చౌదరి, పసలపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 44 వేల మందితో వైఎస్సార్ సీపీ సైన్యం

జిల్లాలో అన్ని కమిటీల నియామకంతో 44 వేల మందితో వైఎస్సార్‌సీపీ సైన్యం తయారవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆత్రేయపురం మండలం పేరవరంలో నియోజకవర్గ పరిశీలకుడు సిరిపురపు శ్రీనివాసరావుతో కలసి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పార్టీ మండల కమిటీ ప్రకటన, అభినందన కార్యక్రమం నిర్వహించారు. అధిష్ఠానం పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు నిర్వహించడంలో కొత్తపేట నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందన్నారు.

మండల నూతన కార్యవర్గం

మండల నూతన అధ్యక్షుడిగా కనుమూరి శ్రీనివాస రాజుకు మళ్లీ అవకాశం కల్పించారు. ఉపాధ్యక్షుడిగా గంటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పెనేమళ్ల గంగాధర్, కార్యదర్శులుగా చిన్నం బాబీ, కేతా ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులుగా 16 మందిని ప్రకటించారు. వారందరినీ అభినందిస్తూ పార్టీ కండువాలతో సత్కరించారు. అధ్యక్షుడు శ్రీనివాసరాజు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మండలంలో అందరినీ సమన్వయం చేసుకుంటూ జగన్‌మోహన్‌రెడ్డి, జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

మహిళల ఆదరాభిమానాలతో మళ్లీ సీఎంగా జగన్: జగ్గిరెడ్డి

సఖినేటిపల్లి: వైఎస్సార్ సీపీపై మహిళలు చూపుతున్న ఆదరాభిమానాలతోనే 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ తిరిగి సీఎంగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సఖినేటిపల్లిలో సఖినేటిపల్లి మండల విస్తృత స్థాయి సమావేశం, బాబు షూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ సీపీకి రాజోలు నియోజకవర్గంలో సఖినేటిపల్లి మండలం గుండెకాయ వంటిదరు. జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడ మీటింగ్ పెట్టినా జనం తండోప తండాలుగా వస్తున్నారని, కూటమిని గెలిపించి తప్పు చేశామన్న పశ్చాత్తాపంతో తిరిగి వైఎస్సార్ సీపీ జెండాను నిలబెట్టాలన్న సంకల్పం ప్రజల్లో పెల్లుబికుతోందని ఆయన తెలిపారు. ఐక్యంగా ఉందాం, జగన్‌ను సీఎం చేసుకుందాం అంటూ పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా మాజీ సీఎం ఎన్టీఆర్ అంటే గుర్తుకు వచ్చేది కిలో రూ.2 బియ్యం పథకం, మాజీ సీఎం వైఎస్సార్ అంటే గుర్తుకు వచ్చేది ఆరోగ్యశ్రీ పథకం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని అనగానే అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలని అన్నారు. చంద్రబాబును అనగానే గుర్తుకు వచ్చేవి మోసం, దగా పథకాలని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలంటూ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. చివరగా చంద్రబాబు మోసాలను ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం తెచ్చేలా పార్టీ శ్రేణులు సంఘటిత కృషి చేయాలని ఆయన సూచించారు. రాజోలు కోఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షుడిగా జగ్గిరెడ్డి సారథ్యంలో కోనసీమలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా రెపరెపలాడనుందని పేర్కొన్నారు. విధ్వంసకరమైన శక్తులు ఉన్న కూటమి అని విరుచుకుపడ్డారు. భవిష్యత్ అంతా మనదే అన్న ధీమాతోనే మనమంతా ముందుకు సాగాలని కోరారు. ప్రజలలో మార్పు తీసుకు వచ్చే విధంగా శ్రేణులు కృషి చేయాలన్నారు. ఉంటే వైఎస్సార్ సీపీలోనే ఉండాలన్న సంతృప్తితోనే ప్రజా క్షేత్రంలో గెలుపు కైవసం చేసుకుందాం అని గొల్లపల్లి నొక్కి చెప్పారు. సఖినేటిపల్లి మూడుతూములు సెంటర్లోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు జగ్గిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు నాగేంద్ర, ఇన్‌చార్జ్ సూర్యారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రీ కాల్స్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూ ఆర్ కోడ్‌లను జగ్గిరెడ్డి, నాగేంద్ర, సూర్యారావు, ఇతర నాయకులు ప్రదర్శించారు. పలువురు పార్టీ నాయకులు ప్రసంగించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రుద్రరాజు చిన రాజా, జిల్లా ఉపాధ్యక్షుడు కూనపరెడ్డి రాంబాబు, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, పెదపాటి నాగలక్ష్మి, రాపాక దీవెనకుమారి, సంధ్య, ఇందిర, బళ్ల నోబుల్ ప్రభాకర్, తాడి సహదేవ్, దివ్వి చిట్టిబాబు, నల్లి రత్నకుమార్ పాల్గొన్నారు.

సమర్థవంతంగా పని చేయాలి

రాజోలు: నూతనంగా పార్టీ బాధ్యతలు చేపట్టిన గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు సమర్థవంతంగా పని చేయాలని జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన రాజోలు నియోజకవర్గం విచ్చేశారు. శివకోటిలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కూనపరెడ్డి రాంబాబు ఇంటి వద్ద ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అధికార పార్టీ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టి పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నాలకు కూటమి ప్రభుత్వం పాల్పడుతుందన్నారు.

నమ్మించి నట్టేట ముంచారు

కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు

అంబాజీపేట: కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని, ఎన్నికల ముందు అధికారం కోసమే ప్రజలను నమ్మించి, నేడు నట్టేట ముంచారని జెడ్పీటీసీ, పి.గన్నవరం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. పసుపల్లి, వక్కలంక, ముక్కామల, కముజువారిలంక గ్రామాల్లో పరిశీకులు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, దేవరపల్లి చినబాలయోగిల పర్యవేక్షణలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024 ఎన్నికల ప్రచార సభలో టీడీపీ నేతలు ప్రజలను నమ్మిస్తూ అనేక హామీలు ఇస్తామని నమ్మించి మోసం చేసి గద్దెనెక్కిన చరిత్ర చంద్రబాబు అండ్ కోకు దక్కుతుందన్నారు. కుటుంబంలో 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామని, ఆడబిడ్డ నిధిగా దీన్ని అమలు చేస్తామని మహిళలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడచినా సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని వారి బాగోతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, రాష్ట్ర నాయకులు మందపాటి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అధికార దాహంతో అబద్ధపు హామీలు ఇచ్చి పాలన చేపట్టిన కూటమి నాయకులు ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. అనంతరం రీకాలింగ్ బాబూస్ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ప్లకార్డులను ప్రదర్శించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, దొమ్మేటి సత్యమోహన్, పేరి శ్రీనివాస్, కొర్లపాటి కోటబాబు, వాసంశెట్టి పెదబాబు, గంటి శ్రీనివాసరావు, యల్లమల్లి జయబాబు, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, సానబోయిన బాలమురళి, ఎంఎం శెట్టి, పి.రమేష్, ఎం.హరి తదితరులు పాల్గొన్నారు.



వక్కలంకలో బాబు మోసాలను వివరిస్తున్న కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు

అధికారులు సమష్టిగా పనిచేయాలి

అంబాజీపేట: రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పురోగతి, ప్రగతి సూచికల లక్ష్యాల సాధనకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి అధికారులకు ఆదేశించారు. అంబాజీపేట మండల తహసీల్దార్ కార్యాలయం, సచివాలయ సందర్శన, క్షేత్రస్థాయిలో రీ సర్వే ప్రక్రియను సోమవారం జేసీ పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్–2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా నియోజకవర్గాల వారీగా దార్శనిక ప్రణాళికల రూపకల్పన జరిగిందని, శాఖల వారీగా కీలక పురోగతి సూచికలు (కేపీఐ)లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టి, రైతులను ప్రోత్సహించాలన్నారు. వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా శాఖల వారీగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా, సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.చినబాబు, మండల వ్యవసాయ అధికారి కె.ధర్మారావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏడుకొండలు, మండల సర్వేర్ పెద్దిరాజు, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.విధులకు సక్రమంగా హాజరుకాని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గంగలకుర్రు అగ్రహారం పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రీసర్వేలో సర్వేయర్ అలసత్వంపై జేసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలో ఉన్న హాజరు పట్టీని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అంతకు ముందు జగనన్న లే అవుట్‌ను జేసీ సందర్శించారు.



జి.అగ్రహారంలో అధికారులకు సూచనలు ఇస్తున్న జేసీ నిశాంతి

పర్యావరణాన్ని పరిరక్షించండి

మామిడికుదురు: మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని మామిడికుదురు దీప్తి స్కూల్ కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ సూచించారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలో భాగంగా సోమవారం స్కూల్ విద్యార్థులు మొక్కలు నాటారు. సేవ్ నేచర్, సేవ్ ఎర్త్ అంటూ నినాదాలు చేశారు. ప్రకృతిని కాపాడుకోవడం మన ధర్మం అని ఎటువంటి కలుషితాలు లేకుండా మన ముందు తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని సత్యనారాయణ సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యక్కలదేవర నాగన్నబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మామిడికుదురులో మొక్క నాటుతున్న విద్యార్థులు

అనుబంధ విభాగాలకు అధ్యక్షుల నియామకం

అంబాజీపేట/మామిడికుదురు: పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని పేర్కొన్నారు.

పి.గన్నవరం మండలం..

యూత్ వింగ్ మట్టపర్తి సోమశేఖర్, మహిళా విభాగం కొపనాతి రోజావాణి, రైతు విభాగం నాగాబత్తుల రాజేంద్రప్రసాద్, బీసీ సెల్ గుత్తుల మధు, ఎస్సీ సెల్ కొల్లి సూర్యనారాయణ, ఎస్టీ సెల్ బందారు సాయి, మైనార్టీ సెల్ అహ్మద్ వలీ, స్టూడెంట్ వింగ్ కొండేటి సురేష్, పంచాయతీరాజ్ వింగ్ యాంత్ర నాగేశ్వరరావు, ఆర్టీఐ వింగ్ వల్లూరి మధు, వలంటీర్స్ వింగ్ నూకపెయ్యి రాజేంద్రప్రసాద్, వీవర్స్ వింగ్ పోతాబత్తుల మల్లికార్జునరావు, వాణిజ్య విభాగం తాటికాయల మధు, వైఎస్సార్ టీయూసీ వి.అల్లూరి సత్యనారాయణ, అంగన్‌వాడీ వింగ్ మానుకొండ నిర్మల, కల్చరల్ వింగ్ మానుకొండ నాగేంద్ర, సోషల్ మీడియా వింగ్ ఆకుమర్తి రమేష్, దివ్యాంగుల విభాగం పంది వీరవెంకట సత్యనారాయణ, పబ్లిసిటీ వింగ్ కోట ఏడుకొండలు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ పమ్మి అనిల్ కుమార్, గ్రీవెన్స్ సెల్ పెదపూడి సతీష్, లీగల్ సెల్ నేలపూడి సత్యనారాయణ, ఐటీ వింగ్ అప్పన సురేష్ నాయుడు, డాక్టర్స్ వింగ్ యల్లమిల్లి సత్యనారాయణ, ఇంటిలెక్చువల్స్ ఫోరం పాటోలు కృష్ణ, బూత్ కమిటీ వింగ్ మానుకొండ వెంకట ప్రసాద్‌లు నియమితులయ్యారు.

అంబాజీపేట మండలం..

యూత్ వింగ్ సూదాబత్తుల రాము, మహిళా విభాగం కోట బేబీరాణి, రైతు విభాగం వడ్లమాని సుందరయ్య, బీసీ సెల్ మట్టపర్తి హరికృష్ణ, ఎస్సీ సెల్ చింతపల్లి వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ మొగలి శ్రీనివాస్, మైనార్టీ సెల్ జాకీర్ షేక్, స్టూడెంట్ వింగ్ దేవరపల్లి గౌతమ్, పంచాయతీరాజ్ వింగ్ కట్టా గోఖలే, ఆర్టీఐ వింగ్ వీరిన గోపాలం, వలంటీర్స్ వింగ్ మార్గాని స్వామి, వీవర్స్ వింగ్ ఉప్పు సాయిబాబు, వాణిజ్య విభాగం కడలి సత్యనారాయణ, వైఎస్సార్ టీయూసీ కోట సత్తిబాబు, అంగన్‌వాడీ వింగ్ బుడితి సత్యనారాయణమ్మ, కల్చరల్ వింగ్ వాసంశెట్టి వెంకన్న, సోషల్ మీడియా వింగ్ కాండ్రేగుల దుర్గాప్రసాద్, దివ్యాంగుల విభాగం బొంతు శ్రీనివాస్, పబ్లిసిటీ వింగ్ అప్పన శ్రీనివాస్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ లూటికుర్తి జాన్సన్, గ్రీవెన్స్ సెల్ కుడుపూడి సత్తిబాబు, లీగల్ సెల్ కొంకి చిట్టిబాబు, ఐటీ వింగ్ చిల్లే ధనరాజు, డాక్టర్స్ వింగ్ తరివిట్ల సత్యనారాయణ, ఇంటిలెక్చువల్స్ ఫోరం గోగి శ్రీరామమూర్తి, బూత్ కమిటీ వింగ్ రాయుడు స్వామి నియమితులయ్యారు.

మామిడికుదురు మండలం..

యూత్ వింగ్ మట్టపర్తి శ్రీమన్నారాయణ, మహిళా విభాగం బత్తుల గంగారత్నం, రైతు విభాగం కొల్లా బత్తుల మధువాసన్, బీసీ సెల్ బాలం రమేష్, ఎస్సీ సెల్ గెద్దం వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ బందారు దుర్గాప్రసాద్, మైనార్టీ సెల్ షేక్ వకీర్‌సాహెబ్, స్టూడెంట్ వింగ్ ఉంద్రు వినోద్, పంచాయతీరాజ్ వింగ్ విప్పర్తి నాగేశ్వరరావు, ఆర్టీఐ వింగ్ పితాని శ్రీనివాస్, వలంటీర్స్ వింగ్ యేడిద లక్ష్మణరావు, వీవర్స్ వింగ్ కారుపర్తి రమేష్‌బాబు,, వాణిజ్య విభాగం కాండ్రేగుల శ్రీనివాస్, వైఎస్సార్ టీయూసీ పితాని సురేంద్ర, అంగన్‌వాడీ వింగ్ గెద్దం కుమారి, కల్చరల్ వింగ్ అప్పన శ్రీరామారావు, సోషల్ మీడియా వింగ్ కాండ్రేగుల రమేష్, దివ్యాంగుల విభాగం రొక్కాల వెంకట్రావు, పబ్లిసిటీ వింగ్ భూపతి దామోదరరావు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ కుసుమ రమేష్‌కుమార్, గ్రీవెన్స్ సెల్ రాయుడు సత్యమధు, లీగల్ సెల్ చిర్రా వెంకటేశ్వరరావు, ఐటీ వింగ్ మద్దాల ప్రభాకర్, డాక్టర్స్ వింగ్ చింతా ఏసుబాబు, ఇంటిలెక్చువల్స్ ఫోరం వాకపల్లి వీరాస్వామి, బూత్ కమిటీ వింగ్ కుసుమ శ్రీనివాసరావు నియమితులయ్యారు.

అయినవిల్లి మండలం..

యూత్ వింగ్ కుసుమ వెంకటరమణ, మహిళా విభాగం బడుగు దుర్గాదేవి, రైతు విభాగం రెడ్డి గనిరాజు, బీసీ సెల్ కర్రి బాలసుబ్రహ్మణ్యం, ఎస్సీ సెల్ గెద్దం వెంకటేశ్వరరావు, పినిపే సుదర్శనరాజు, ఎస్టీ సెల్ మొగలి పోతురాజు, మైనార్టీ సెల్ షేక్ గౌస్, స్టూడెంట్ వింగ్ జుత్తిక రాజీవ్, పంచాయతీరాజ్ వింగ్ బొక్కా కామేశ్వరరావు, ఆర్టీఐ వింగ్ వాసంశెట్టి మోహన్‌వెంకటకుమార్, వలంటీర్స్ వింగ్ దుక్కిపాటి సత్యనారాయణ, వీవర్స్ వింగ్ అంకం కుమారస్వామి, వాణిజ్య విభాగం దామిశెట్టి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ టీయూసీ చల్లాబత్తుల శ్రీనివాస్, అంగన్‌వాడీ వింగ్ పోతుల భారతి, కల్చరల్ వింగ్ పులిదిండి వీర్రాజు, సోషల్ మీడియా వింగ్ దాకారపు తులసీరత్నం, దివ్యాంగుల విభాగం బక్కి నరసింహమూర్తి, పబ్లిసిటీ వింగ్ గాడి ప్రసాద్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ పేరూరి రత్నంరాజు, గ్రీవెన్స్ సెల్ రావూరి వెంకటరామారావు, లీగల్ సెల్ కముజు శ్రీనివాస్, ఐటీ వింగ్ చప్పిడి శ్రీనివాస్, డాక్టర్స్ వింగ్ బోడే వెంకటేశ్వరరావు, ఇంటిలెక్చువల్స్‌ఫోరం సరిపల్లి సుబ్బరాజు, బూత్ కమిటీ వింగ్ పులిదిండి ప్రభాకరరావులు నియమితులయ్యారు.

సంక్షిప్తంగా..

సహజ కవి వెంకట్‌కు సత్కారం

అంబాజీపేట: స్థానిక ప్రముఖ సామాజిక సహజ కవి, కవిరత్న పాలమూరి వెంకట్‌ను కవి సమ్మేళనంలో ఘనంగా సత్కరించారు. ఈ నెల 27న విశాఖపట్నం రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న శుభం ఫంక్షన్ హాల్‌లో జరిగిన విశాఖ సాగర కవితోత్సవం, 150వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం జరిగింది. కళావేదిక సీఈవో డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అధ్వర్యంలో జరిగిన ఈ కవి సమ్మేళనంలో కవితా గానం చేసి పలువురిని ఆకట్టుకున్న సందర్భంగా వెంకట్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టి.పార్థసారథి, కె.రామజగన్నాథరావు, చిట్టి లలిత, జి.ఈశ్వరి, భూషణం, బలివాడ రమేష్ పాల్గొన్నారు.

నేడు 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ'

కొత్తపేట: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం ఉదయం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల కన్వీనర్ ఎం.వీరభద్రరావు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు సిరిపురపు శ్రీనివాసరావు పాల్గొంటారని పేర్కొన్నారు. మండలంలోని శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అలీ అస్గర్‌కు ఘన నివాళి

మామిడికుదురు: మొహర్రం సంతాప కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి నగరం గ్రామంలోని బార్గాహే ఫాతిమా పంజాలో మజ్లిస్ జరిగింది. మత ప్రబోధకుడు మౌలానా సయ్యద్ అబ్బాస్ బాఖరీ మొహరం ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. అనంతరం పంజా నుంచి అలీ అస్గర్ ఊయలను తీసి నగరం వీధుల్లో ఊరేగించారు. భారీ సంఖ్యలో పాల్గొన్న ముస్లింలు గుండెలు బాదుకుంటూ హుస్సేన్, హుస్సేన్ అని నినదిస్తూ మాతం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో నగరం వీధులు కిటకిటలాడాయి.

ఇరిగేషన్ డీఈగా రవిప్రసాదరాజు



పి.గన్నవరం: స్థానిక ఇరిగేషన్ సబ్ డివిజన్ డీఈగా బీహెచ్.రవిప్రసాదరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుంచి ఇక్కడికి వచ్చారు. ప్రసాదరాజుకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

నూకాంబిక హుండీ ఆదాయం రూ.4.56 లక్షలు

ఆలమూరు: మండలంలోని చింతలూరులో వేంచేసిన నూకాంబిక అమ్మవారి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు జరిగింది. దేవదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హుండీ లెక్కింపును రామచంద్రపురం దేవదాయ తనిఖీ ఇన్‌స్పెక్టర్ ఆర్.బాలాజీ రామ్‌ప్రసాద్, ఈఓ ఉండవల్లి వీర్రాజు చౌదరి పర్యవేక్షించారు. ఈ ఏడాది మే మూడు నుంచి జూలై 28 వరకూ 85 రోజులకు సంబంధించి జరిపిన హుండీ లెక్కింపులో రూ.4.56 లక్షల ఆదాయం లభించిందని ఈఓ పేర్కొన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా 'అడబాల'

మలికిపురం: బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన అడబాల నరసింహారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అడబాల రాంబాబు, మండల అధ్యక్షుడు మేడిచర్ల చాణక్యలకు నరసింహారావు సోమవారం ధన్యవాదాలు తెలియజేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కొత్తపేట: అవిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కొత్తపేటకు చెందిన వేంకట సందీప్ 'ఐ' క్లినిక్ వారి ఈ శిబిరాన్ని సర్పంచ్ రెడ్డి చంటి ప్రారంభించారు. సుమారు 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, మందులు ఇచ్చారు. వారిలో 12 మందిని శస్త్ర చికిత్సకు సిఫారసు చేశారు.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

రావులపాలెం: ఊబలంక సబ్‌స్టేషన్‌లో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం మంగళవారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఈఈ కె.రాంబాబు సోమవారం తెలిపారు. ఊబలంక, రావులపాలెంలోని వడ్డీలపేట, డిగ్రీ కాలేజ్ ఏరియా, రింగ్ రోడ్ ఏరియా, ఎండీఓ, తహసీల్దార్ కార్యాలయాల ఏరియా, పోలీస్‌స్టేషన్, ఆర్‌టీసీ బస్టాండ్, పద్మశ్రీ, అక్షర థియేటర్ ఏరియా, మార్కెట్ ఏరియా, సీఆర్‌సీ రోడ్, హైస్కూల్, ఊబలంక రోడ్ పరిసర ప్రాంతాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 06.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.